www.prajasakti.com

# ప్రజాశక్తి

5

శుక్రవారం 6 జనవరి 2023

వైఎస్ఆర్

## నోటి కేన్సర్ గుర్తించే పరికరం మంజూరు

**కడప అర్బన్ :** నోటి కేన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తించే అత్యాధునిక పరికరాన్ని ప్రభుత్వం రిమ్స్ దంత వైద్యశాల కళాశాలకు మంజూరు చేసింది. గురువారం పరికరాన్ని ఎలా ఉపయోగించాలి అనే అంశంపై దంత వైద్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.7.50 లక్షల విలువ చేసే వెల్ స్కోప్ పరికరాన్ని ప్రభుత్వం అందజేయడం హర్షణీయమన్నారు. శిక్షణకు ఎనిమిది జిల్లాల నుంచి 85 మంది హాజరయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి వైద్య ఆరోగ్య అధికారులకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

శిక్షణలో పీజీ విద్యార్థులు

# ఎంఎల్‌హెచ్‌పి బదిలీల్లో గోల్‌మాల్!

- ఉత్సవ విగ్రహాలుగా ఆర్‌డి ఆఫీసు సూపరింటెండెంట్లు
- ఖాళీల జాబితాను విస్మరించి పోస్టింగులపై విమర్శలు
- 15 నుంచి 20 మంది అరైవల్ స్థానాల్లోకి
- కమిషనరేట్‌కు ఫిర్యాదు బాటలో యూనియన్లు

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

కడప రీజియన్ పరిధిలోని మిడ్ లెవెల్ హెల్త్‌ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పి) ఉద్యోగుల బదిలీలు, నియామకాల్లో గోల్‌మాల్ కథ నడుస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగుల బదిలీలను పెద్దఎత్తున చేపట్టిన సంగతి తెలిసిందే. కడప రీజియన్ పరిధిలోని 3,106 మంది ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగుల్లో అర్హుల బదిలీలను ఏడు బ్యాచ్‌లుగా విభజించింది. మెరిట్, సీనియారిటీ, సీరియల్, ర్యాంకుల ఆధారంగా బదిలీలకు శ్రీకారం చుట్టింది. గతేడాది డిసెంబర్ 15న కడప రీజియన్ పరిధిలో సుమారు 324 మంది ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగుల బదిలీల ప్రక్రియను నిర్వహించింది. ఇందులో 240 మంది ఉద్యోగులను మాత్రమే మ్యాపింగ్ చేసింది. వేకెన్సీ స్థానాల నోటీసుల విడుదల చేసింది. ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులు వేకెన్సీ స్థానాలకు బదిలీలను కోరుకోవాల్సి ఉంది. ఆచరణలో ఆర్‌డి కార్యాలయం వేకెన్సీ నోటీస్‌లో పేర్కొన్న నిబంధనలకు వ్యతిరేకంగా బదిలీల తంతును నిర్వహించినట్లు సాగించడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది. ఉదాహరణగా చిత్తూరు జిల్లా రామకుప్పం పిహెచ్‌సి స్థానంలో రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్న స్వాతి అనే ఎంఎల్‌హెచ్‌పి స్థానానికి డిసెంబర్ 17న ఎనిమిదవ బ్యాచ్ కింద నియామకాలు చేపట్టింది మెరిట్, సీరియల్ నెంబర్ 13వ స్థానం, 134 మెరిట్ ర్యాంకు కలిగిన కవితను బదిలీ చేశారు. డిఎంహెచ్‌ఒ, ఆర్‌డి కార్యాలయ ఉన్నతాధికారులు నోటీస్‌లోని స్థానాలకు విరుద్ధంగా అరైవల్ స్థానానికి నియామకం చేయడంలోని ఉద్దేశమేమిటో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. కేవలం పొరపాటు కారణంగా చోటుచేసుకుందా, ఉద్దేశపూర్వకంగా చోటుచేసుకున్న ఘటనా అనేది విచారణ చేపడితే తేల నుంది. బదిలీ జాబితాలోని ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులకు డిఎంహెచ్‌ఒ, ఆర్‌డి కార్యాలయాల నుంచి ఫోన్లు చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. బదిలీలు, నియామకాల వ్యవహారంలో ఉద్యోగ సంఘాల నాయకులను నియమించుకోవడం వల్ల పారదర్శకత ప్రశ్నార్థకంగా మారుతోందనే వాదన కొంతకాలంగా వినిపిస్తోంది. రీజియన్ పరిధిలోని ఆయా డిఎంహెచ్‌ఒల పరిధిలో పిహెచ్‌సి, రూరల్, సబ్‌సెంటర్ స్థానాల్లో ఎంఎల్‌హెచ్‌పి స్థానాల ఖాళీ లెన్ని ఉన్నాయో డిఎంహెచ్‌ఒ, పిహెచ్‌సి వైద్యులకు తెలియకుండా ఉంటుందా అనే సందేహం వ్యక్తమవుతోంది. అరైవల్ స్థానాల ఎంఎల్‌హెచ్‌పి నుంచి బదిలీలపై వ్యతిరేకత వ్యక్తం కావడంతో కొత్తగా బదిలీపై వెళ్లిన ఎంఎల్ హెచ్‌పిలు డిఎంహెచ్‌ఒ, ఆర్‌డి కార్యాలయాల చుట్టూ తిరగడం, వారిని కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందనే హెచ్చరికలు చేయడం భయాందోళనకు గురి చేసి వసూళ్ల పర్వానికి పాల్పడుతున్నారనే వాదన వినిపిస్తోంది. డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో బదిలీలు, నియామకాల కౌన్సెలింగ్ ముగిసింది. మెడికేషన్ ఉత్తర్వుల పేరుతో ఆర్‌డి కార్యాలయంలో బేరసారాలు సాగించిన నచ్చిన స్థానానికి బదిలీలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఆర్‌డి కార్యాలయంలోని ఇద్దరు సూపరింటెండెంట్లు కాకుండా, జిజిహెచ్ నర్సింగ్ కళాశాలకు చెందిన సూపరింటెండెంట్‌ను నియమించుకుని యథేచ్ఛగా బదిలీల ప్రక్రియ సాగించడం ఆరోపణలకు బలం చేకూరుతోందనే వాదన ఉద్యోగ సంఘాల నుంచి వినిపిస్తుండడం గమనార్హం. ఉమ్మడి కడప జిల్లాలో ముగ్గురు, అనంతపురం జిల్లాలో ముగ్గురు చొప్పున చిత్తూరు, కర్నూలు జిల్లాలకు చెందిన సుమారు 15 మంది నుంచి 20 మంది ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగులను వేకెన్సీ జాబితా స్థానాల్లోకి బదిలీ చేయకుండానే అరైవల్ స్థానాలకు బదిలీల ప్రక్రియ నడిపించినట్లు సమాచారం. దీనిపై డిఎంహెచ్‌ఒ యూనియన్ నాయకులు కమిషనరేట్‌కు ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

### పొరపాట్లను సరిదిద్దుతాం

ఎంఎల్‌హెచ్‌పి ఉద్యోగుల బదిలీల వ్యవహారంలో పొరపాట్లు చోటుచేసుకున్నాయని గుర్తించాం. వాటిని త్వరలోనే సరిదిద్దుతాం. డిఎంహెచ్‌ఒల నుంచి అందిన ఖాళీల ప్రక్రారమే బదిలీలు చేశాం.

**- డాక్టర్ కోటేశ్వరి, ఆర్‌డి, కడప.**

# సెయిల్ ఆధ్వర్యంలో 'ఉక్కు' ఏర్పాటుకు కృషి

## డిప్యూటీ సిఎంకు ఉక్కు సాధన ఐక్య వేదిక వినతి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

డిప్యూటీ సిఎం అంజాద్‌బాషాకు వినతి పత్రం అందజేస్తున్న ఐక్యవేదిక నాయకులు

జిల్లాలో ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఉక్కు సాధన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బి.నారాయణ కోరారు. గురువారం డిప్యూటీ సిఎం అంజాద్ బాషాకు ఆయన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ 2014లో ఎపిని అప్పటి ప్రభుత్వం రెండు రాష్ట్రాలుగా విభజించిందని పేర్కొన్నారు. విభజన కారణంగా బాగా వెనకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీతో పాటు, జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగంలో భారీ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని చట్టంలో పొందుపరచారని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 8 సంవత్సరాలు పైగా కాలం గడిచినా విభజన చట్టంలోని ఉక్కు పరిశ్రమ నిర్మాణం నేటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రారంభించలేదని చెప్పారు. ఐదేళ్ల టిడిపి, మూడేళ్ల వైసిపి ప్రభుత్వాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేశాయే తప్ప ఇప్పటికీ ప్రారంభించలేదని పేర్కొన్నారు. 2020, డిసెంబర్ 12న క్యాబినెట్‌లో జెఎస్‌డబ్ల్యు ఆధ్వర్యంలో ప్రైవేటీకరణంలో రూ.8,800 కోట్లతో నిర్మించడానికి ఆమోదం తెలుపుతూ నిర్ణయించారని చెప్పారు. దీని వల్ల యువతకు పెద్దగా ఒరిగేదేమీలేదని తెలిపారు. రాయలసీమ రతనాల సీమగా మారాలంటే సెయిల్ ఆధ్వర్యంలో భారీ ఉక్కు పరిశ్రమ ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐక్య వేదిక కార్యదర్శి సి.ఆర్.వి.ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎస్.ఎ.సత్తార్, గుర్రప్ప, నాయకులు డబ్బు రాము, దేవర శ్రీష్ణు, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, నాయకులు పాపిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఆప్ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు, నాయకులు అంజి పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణభద్రతకు మీదే బాధ్యత : కలెక్టర్

**ప్రజాశక్తి - కడప**

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

స్వీయ భద్రతతో పాటు విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత కూడా మీపై ఉందని విద్యుత్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సూచించారు. గురువారం కలెక్టరేట్ విసి హాలులో ఎపిఎస పిడిసిఎల్ ఎస్‌ఇ మునిశంకరయ్యతో కలిసి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రికల్చర్, రెసిడెన్షియల్, కమర్షియల్ మొదలైన మూడు కేటగేరీల వారీగా సర్వీసు కనెక్షన్ల నిర్వహణా బాధ్యతలను ఎనర్జీ అసిస్టెంట్లు ప్రణాళిక ప్రకారం చేపట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా సర్వీసు లైన్ల నిర్వహణను పర్యవేక్షించాలని తెలిపారు. ఇళ్లకు సరఫరా చేసే సర్వీసులకు సంబంధించి ప్రజలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా ఏరియా లైన్ మెన్లు తనిఖీ చేయాలని చెప్పారు. జగనన్న హౌసింగ్ లే అవుట్లలో వచ్చే నెల నాటికి విద్యుత్ ఫోల్స్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. **గృహనిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి..** రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న గృహ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని. కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సభాభవన్‌లో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడి కృష్ణయ్యతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు.. నేరుగా సమీక్షించారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. జగన్నన గృహనిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను అధికమించాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు.

## ప్రజలపై మోయలేని భారాలు : సిపిఎం

**కడప అర్బన్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, కార్యదర్శివర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఫారుక్ హుసేన్ పేర్కొన్నారు. గురువారం సిపిఎం కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 7 న ఉదయం 10 గంటల నుంచి కడప పాత బస్టాండ్‌లో ఉన్న సిపిఎం కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని చెప్పారు. మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల కారణంగా పేదరికం, దారిద్యం, నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కరణలను పెద్ద ఎత్తున అమలు చేస్తూ భారాలు మోపడమే పనిగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వాపోయారు. ఒకవైపు పెరుగుతున్న నిత్యావసర ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో ప్రజలు జీవించడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. నగరంలో నివసిస్తున్న ప్రజానీకం మీద చెత్త పన్ను, నీటి మీటర్లు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో కొత్త కొత్త భారాలు మోపే దిశగా పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పోరాటాల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు కడప నగరంలో ఉన్న పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జీవో నంబర్ ఒకటిని రద్దు చేయాలి: డివైఎఫ్ఐ

**కడప అర్బన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా జీవో నంబర్ ఒకటిని తీసుకురావడం దారుణమని, వెంటనే జీవో ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా స్వా మ్యంలో నిరసనలు, ర్యాలీలు, సభలు నిర్వహించుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించింది అన్నారు. కానీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాసే విషంగా ప్రజా స్వామ్య గొంతు కులను నొక్కే విధంగా జీవోను తెచ్చిందని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్,రాజేష్ పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

**వల్లూరు :** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ట్రైనింగ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు. వల్లూరులోని గ్రామ సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ వారికి నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయానికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడూ పరిష్కరించేలా సచివాలయ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం సచివాలయం రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో జడ్‌పి డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి, తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపిడిఒ జుబేదా, ఇఒపిఆర్‌డి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బలరామ్మూర్తి పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ రాహుల్‌మీనా

## వృద్ధులకు దుస్తులు పంపిణీ

**పోరుమామిళ్ల :** 'హాబిట్ పార్మేషన్ ప్రోగ్రామ్ హెల్పింగ్ డే' లో భాగంగా శ్రీ వైష్ణవి స్కూల్, సిబిఎస్‌సి స్కూల్ విద్యార్థులు అమగంపల్లి సమీపంలో ఉన్న బాలమ్మ సత్రంలో వృద్దులకు భోజనం, పండ్లు, బిస్కెట్స్, దుస్తులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆర్.వి. రామకృష్ణ మాట్లాడుతూ ఆశ్రమంలోని తొంబై మంది వృద్దులకు అవసరమైన వివిధ రకాలైన వస్తువులను ఎంతో సేవాభావంతో విద్యార్థులు దానం చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కల్యాణి, ప్రిన్సిపల్ అర్. మల్లికార్జున స్కూల్ డీన్ ఆదమ్, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జి రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్తదానం

**పోరుమామిళ్ల :** పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో మైదుకూరు మండలం గంజికుంట గ్రామానికి చెందిన రోజమ్మకు బి పాజిటివ్ , కవలకుంట్ల గ్రామానికి చెందిన నారాయణమ్మ అనే గర్భిణికి ఎ పాజిటివ్ రక్త అవసరం కాగా బాధిత కుటుంబ సభ్యులు రైట్ హ్యాండ్ ఆర్గనేషన్ స్థాపకులైన షేక్ నాయబ్ రసూల్‌ని సంప్రదించారు. ఆయన వెంటనే స్పందించి పోరుమామిళ్లకు చెందిన షేక్ మున్వర్ చే బి పాజిటివ్ రక్తం, షేక్ మాహిర్ చే ఏ పాజిటివ్ రక్త దానం చేపించారు. అడిగిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేసిన దాతలను సంస్థ డైరెక్టర్ ప్రసాద్, హాస్పిటల్ యాజమాన్యం పలువురు అభినదించారు. కార్యక్రమంలో రైట్ అండ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అఖిల్, ప్రసాద్, చైతన్య, పోలయ్య, మున్నా, నరసింహ, సుధాకర్, అనిల్ పాల్గొన్నారు.

## దాతల సాయం మరువలేనిది : ఎంఇఒ

**చింతకొమ్మదిన్నె :** దాతల సహాయం మరువలేనిదని మండల విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు, గురువారం మండలంలోని ఓబులంపల్లి ప్రాథమిక పాఠశాలలో దాత జెల్లా ఈశ్వరయ్య రూ. 5 వేలు విలువ చేసే దుస్తులను విద్యార్థులకు ఎంఇఒ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పేద విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి పలు రకాల సహాయం చేయడం పట్ల హర్షణీయమని పేర్కొన్నారు. దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుస్థిర సమగ్రాభివృద్ధికి పాటుపడాలి

**కడప :** సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి టాప్ ఫోర్ ప్రయారిటీ సర్వీస్, స్పందన, హౌసింగ్, సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జేసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వైద్యం, ఆరోగ్యం, సూక్ష్మ నీటిపారుదల, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధి, పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాల కల్పన తదితర కీలక అంశాల్లో సుస్థిరమైన, సమగ్రమైన అభివృద్ధి సాధించాలన్నారు. విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ టాప్ ఫోర్ ప్రయారిటీ సర్వీస్, టాప్ టెన్ ప్రయారిటీ సర్వీస్, ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్స్ సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి పోకుండా నాణ్యతతో గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**కడప :** జాతీయ రహదారుల అభివృద్ధి పనుల్లో భాగంగా జిల్లాలో చేపడుతున్న భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వ లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సంబంధించి భూ సేకరణపై గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్ లు, జేసిలతో సమీక్షించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ సాయికాంత్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్‌హెచ్‌ఎఐ, ఎన్‌హెచ్ పనులకు సంబంధించి పెండింగ్ ఉన్న భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

## దాతలకు కృతజ్ఞతలు

**కడప అర్బన్ :** నగర పరిధిలోని రవీంద్ర నగర్‌కు చెందిన అరీఫ్ బాషా ఆటో డ్రైవర్ జీవనం సాగించే వారు. ఏడాదిగా నరాల బలహీనత కారణంగా నడవ లేని పరిస్థితుల్లో ఉన్నారు. స్పందించిన మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్. దస్తగిరి రూ.15వేలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా సోషియల్ మీడియాలో దాతలు స్పందించాలని కోరారు. కొంత మంది దాతలు స్పందించి ముందుకు వచ్చి స్వయంగా, ఫోన్ పే, బ్యాంక్ అకౌంట్ కు ఆర్థిక సహాయం అందించారు. మొత్తం రూ. 60వేలు దస్తగిరి ఆధ్వర్యంలో టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు, నాయకులు వెల్లాల రామకృష్ణా రెడ్డి, రెడ్డి ప్రసాద్, సామాజిక కార్యకర్త షేక్. జాబీర్ అలీ సమక్షంలో బాదితుడు ఆరిఫ్ బాషాకు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యుటిఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ

**చెన్నూరు :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చెన్నూరు మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ డైరీ కేలండర్ జీవోల సంపుటి పుస్తకం చెన్నూరు మండల కార్యాలయం ప్రాంగణంలో మండల అధ్యక్షుడు చీర్ల సురేష్ కుమార్ యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య ఎంపిటిడిఒ సురేష్ కుమార్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మిరాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభయ్య మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు వీరనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

### ఆపస్ డైరీ కేలండర్ ఆవిష్కరణ

**కడప అర్బన్ :** ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం 2023 డైరీ, క్యాలెండర్లు పాఠశాల విద్య ఆర్జెడి వెంకట కృష్ణారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆపస్ ఆవిర్భావం, విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి చేసిన కృషిని జిల్లా అధ్యక్షులు పోగుల వెంకటరామిరెడ్డి ఆర్‌జెడికి వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు రామమోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకరరెడ్డి, చంద్ర మోహన్, శ్రీనివాసులు, జిల్లా కార్యకర్తలు సుబ్బనరసయ్య, రఘుప్రసాద్, బాలగంగాధర్ రెడ్డి, కడప డివిజన్ కార్యదర్శి రామ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరిస్తున్న ఆర్‌జెడి

## ఎంఇఒ అజమాయిషీ నుంచి తప్పించాలి

**కడప అర్బన్ :** సమగ్ర శిక్ష తరపున పాఠశాల సముదాయ పరిధిలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సిఆర్‌పి పట్ల అజమాయిషీ, మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న ప్రొద్దుటూరు ఎంఇఒ నుంచి తప్పించాలని సిఆర్‌పి హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శంకర్ కోరారు. గురువారం సమగ్ర శిక్ష అధికారి ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. 8 ట్యాబుల చోరీ ఎలా జరిగిందో మహిళా సిఆర్‌పిలను పోలీస్ స్టేషన్‌కు పిలిచించి విచారించడం ఎంతవరకు సంబబని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు ఎంఇఒ ఒక మహిళ అయి ఉండి ఇలా చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల సిఆర్‌పిలు భాస్కర్, సరస్వతి, గాయత్రి, హెలినా, బషీరున్నీసా, కదిరునిసా, సువార్తమ్మ , రమాదేవి , నాగేంద్ర , వరప్రసాద్, మునిశేఖర్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ పథకాలు

**చెన్నూరు :** రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండలానికి మంజూరైన 157 కొత్త పింఛన్లను గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధికంగా పింఛన్లు అందజేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో 30 లక్షలు ఉండగా ఈ ప్రభుత్వంలో 64 లక్షల మందికి పింఛనును పెంచి పంపిణీ చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నరేన్ రామాంజనేయరెడ్డి, స్పెషలాఫీసర్ వెంకట సుబ్బయ్య, ఎంపిడిఒ సురేష్ బాబు, తహశీల్దార్ పటాన్ అలీఖాన్, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి, పిఎం గంగాధర్, ఏపీవో సుధారాణి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ ఫిర్యాదుల పరిష్కార కేంద్రం ఏర్పాటు

**కడప :** విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఆధార సంబంధిత కరెంటు ఫిర్యాదుల పరిష్కార కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ నరసింహ ప్రసాద్ తెలిపారు. ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష ఆదేశాల మేరకు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కడప పట్టణంలో ఆధార్ సంబంధిత కరెంటు ఫిర్యాదుల పరిష్కార కేంద్రాన్ని శంకరాపురంలోని కరెంట్ ఆఫీస్ కాల్ సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకూ ఆధార్ సంబంధిత కరెంటు ఫిర్యాదుల పరిష్కార కేంద్రాల్లో ఫిర్యాదులు తీసుకుంటారన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సభ్యులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వీడియో పాటలు తయారు చేయాలి

**కడప :** ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు సులభంగా అంమయ్యేలా వీడియో పాటలు తయారు చేయాలని నోడల్ రిసోర్సెస్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. హరి ప్రసాద్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం కడప ప్రభుత్వ పురుషుల కళాశాల నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కడప, అన్నమయ్య జిల్లాల్లో పనిచేస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాప కులకు ఇంటర్న్‌షిప్, ఎల్ ఎం ఎస్ అనే అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ప్రభుత్వ పురుషుల కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఇంటర్న్‌షిప్ కో-ఆర్డినేటర్ చక్రవర్తి అధ్యాప కులకు ఇంటర్ షిప్ విధానం పైన కలిగించారు. మాస్టర్ ట్రైనర్స్ గా డాక్టర్ హరిబాబు, సభాని వ్యవహరించారు.

మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్

## ఘనంగా జాతీయ పక్షి దినోత్సవం

**కడప :** ప్రభుత్వ పురుషుల కళాశాలలో జంతుశాస్త్ర శాఖ ఆధ్వర్యంలో గురువారం జాతీయ పక్షి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ పక్షులు ఎంతో ప్రాముఖ్యమైన జంతువుల, ప్రాచీన కాలంలో పక్షులు వార్తావాహక విధిని నిర్వర్తించటంతో పాటు యుద్ధ సమయాలలో కీలక సమాచారాన్ని చేరవేసేవని వివరించారు. జంతు శాస్త్ర శాఖ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై సావిత్రి మాట్లాడుతూ పక్షులు ఎంతో వైవిద్య భరితమైన జంతువులని పరిశుభ్రతలో ప్రాముఖ్య పాత్ర వహిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నరసింహారావు, డాక్టర్ యు శ్రీనిత, డాక్టర్ డి నాగేంద్ర కుమార్, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు. జంతు శాస్త్ర మ్యూజియంలో భద్రపరచినటువంటి అరుదైన పక్ష జాతులను తిలకించడం ద్వారా విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బాలికలు రాణించాలి : ఎంఇఒ

**ప్రజాశక్తి- కడప అర్బన్**

బాలికలు పాఠశాల స్థాయి నుంచి రాణించాలని కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ పిలుపునిచ్చారు. గురువారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్, వ్యక్తిత్వ వికాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఈనెల 24న ప్రపంచ బాలిక దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించామని తెలిపారు.

## చంద్రబాబు పబ్లిసిటీ కోసం జనం ప్రాణాలు బలి

**ప్రజాశక్తి - కడప**

ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పబ్లిసిటీ షో కోసం ప్రజల ప్రాణాలు బలి అయ్యాయని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కందుకూరులో ఇరుకు రోడ్డులో బహిరంగ సభ నిర్వహించి 8 మంది ప్రాణాలు బలిగొన్న చంద్రబాబు, గుంటూరులో పదివేల మందికి చీరలు ఇస్తామని టోకెన్లు ఇచ్చి 20 వేల మందిని రప్పించి మరో ముగ్గురిని పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు. ఇలాంటి ఉదంతాలు జరిగి పేదల జీవితాలు ఛిద్ర కాకూడదనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతాయుతంగా రోడ్లపై సభలు పెట్టకూడదని జీవో ఇస్తే నానా రాద్ధాంతం చేయడం సరి కాదన్నారు. ఎవరి ప్రాణాలు మళ్లీ పోకూడదనే ఈ జీవో ఉద్దేశం అన్నారు. ఈ జీవో ఒక్క టీడీపీ, జనసేన, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలకే కాక వైసిపికీ వర్తిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ 175 కు 175 ఎమ్మెల్యే స్థానాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ తుడిచిపెట్టుకుం పోవడం తథ్యమని జోష్యం చెప్పారు.

## మండలానికి 149 కొత్త పింఛన్లు

**కలసపాడు :** మండలానికి మంజూరైన 149 కొత్త పింఛన్లను గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎంపిడిఒ మహబూబ్‌బీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎగువ రామాపురంలో 24 మంది వికలాంగులకు రూ. 3 వేలు, వృద్ధులకు రూ. 2,750 చొప్పున పంపిణీ చేశామ న్నారు. కార్యక్రమంలో ఎంపిపి బోధన నారాయణ, రామాపురం వైసిపి నాయకులు బోరు బాలుడు, సర్పంచి వెంకటయ్య, పెన్షన్ దారులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపిడిఒ

## ఆశా నిలయానికి దుప్పట్లు వితరణ

**కడప అర్బన్ :** ఆశా నిలయంలో నివసిస్తున్న మూగ, చెవిటి విద్యార్థులకు అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు ఆడిటర్ పఠాన్. తౌహిద్‌ఖాన్ గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా దుప్పట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. చలి కాలంలో ప్రతి ఏడాదీ సమితి తరపున దుప్పట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆర్.కె. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు విష్ణు వర్ధన్ తరపున ఆశ్రమానికి అందించారు.ఈ సందర్భంగా ఆశనిలయం నిర్వాహకురాలు సిస్టర్ జ్యోతిష్య తౌహిద్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొప్పర్తి సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణు వర్ధన్, సిస్టర్ జ్యోతిష్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న తౌహిద్‌ఖాన్

## కెఎల్‌ఎం విద్యార్థినుల ప్రతిభ

**కడప అర్బన్ :** ఇటీవల విడుదలైన బిటెక్ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలలో కెఎల్‌ఎం విద్యార్థినులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డాక్టర్ నాగరత్నమ్మ ఒక ప్రకటన తెలిపారు. ఈసీఈ కి చెందిన జయశ్రీ 88, పోరెడ్డి గీతా వాణి 86, ఆవుల మౌనిక 84 శాతం, సిఎస్ఇకి చెందిన సి. జ్ఞాన ప్రసూన 84 శాతం, రెడ్డి మల్లు కీర్తన 83.7 శాతం, హిమబిందు 83.6 శాతం, ఎఐఎంఎల్ లో లావణ్య 81.8 శాతం, కల్పనా రెడ్డి 81.5 శాతం, వనిత 79 శాతం ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించినట్లు తెలిపారు.

## బాలాజీ హైస్కూల్‌కు రెండోసారి ఎక్స్‌లెన్స్ అవార్డు

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

బాలాజీ హైస్కూల్ దేశస్థాయిలో వరుసగా రెండవసారి స్కూల్ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఆ స్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. బాలాజీ హైస్కూల్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 4న హైదరాబాద్‌లోని హైటెక్ సెంటర్ ఫంక్షన్ హాల్‌లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేసి, వాటి యజమాన్యాలకు అవార్డులు అందజేశారన్నారు. అవార్డును బ్రెయిన్ ఫీడ్ చీఫ్ ఎడిటర్ బ్రహ్మంచే తన కుమార్తె స్కూల్ కరస్పాండెంట్ బైరెడ్డి దీప్తి నిఖిలారెడ్డి అందుకుందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న వేల పాఠశాలల్లో బ్రెయిన్ ఫీడ్ వారు 500 పాఠశాలలను ఎంపిక చేశారని తెలిపారు. గతంలో బ్రెయిన్ ఫీడ్ వారు తమకు ఆచార్య దేవోభవ అవార్డు ఇచ్చారని తెలిపారు. ఈ అవార్డు తమకు మాత్రమే కాక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు స్ఫూర్తితోపాటు, సంతోషం కూడా ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బ్రెయిన్ ఫీడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సూర్యమిత్ర, ఎఒ ప్రసాద్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు అందుకుంటున్న బైరెడ్డి దీప్తి నిఖిలారెడ్డి

**ఖాజీపేట :** స్థానిక మైదుకూరు రోడ్డులోని రెయిన్‌బో పాఠశాలకు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. ఈనెల 4న హైదరబాద్‌లో బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులు విద్యాసంస్థలకు అందజేసినట్లు రెయిన్ బో పాఠశాల కరస్పాండెంట్ తవ్వా సుధాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ అవార్డుకు తమ విద్యా సంస్థ ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. బ్రెయిన్ ఫీడ్ ఎక్సలెన్స్ అవార్డును ఆ సంస్థ ప్రతినిధి బ్రహ్మానందన్ చేతుల మీదుగా అందుకున్నట్లు సుధాకర్‌రెడ్డి చెప్పారు.

అవార్డు అందుకున్న రెయిన్‌బో కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి

## పచ్చదనం.. ఆహ్లాదకరం

**ప్రజాశక్తి - వేంపల్లె**

పచ్చదనం ఆహ్లాదాన్నిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు తెలిపారు. మండలంలోని పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ అధికారుల ఆదేశాల మేరకు వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాల పాములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను దత్తత తీసుకుందన్నారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రం చేసి, పచ్చదనం కోసం మొక్కలు నాటామన్నారు. తమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని ప్రధానో పాధ్యాయుడు శివరాం పేర్కొన్నారు. పరిశుభ్రత, పచ్చదనంపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు విద్యార్థులే అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## అవినీతి సొమ్ము కక్కిస్తానంటే స్వాగతిస్తాం

**ప్రజాశక్తి - మైదుకూరు**

గత ప్రభుత్వ హయాంలో మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.80 లక్షలు అవినీతి జరిగిందని, ఆ సొమ్మును కక్కిస్తానన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాటలను స్వాగతిస్తున్నామని టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురు వారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రఘురామిరెడ్డి మాటలు దొంగే దొంగ అనే చందంగా ఉందన్నారు. 2014లో టిడిపి ప్రభుత్వం ఉన్నా, ఎమ్మెల్యే మాత్రం రఘురామిరెడ్డేనని తెలిపారు. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ల అయినా ఇప్పటికి కూడా ఒక్క పైసా కక్కించని రఘురామిరెడ్డి ఇప్పుడు ఇలా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. సమావేశంలో ధనపాల జగన్, దాసరి బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పుట్టా సుధాకర్ యాదవ్

**ఓబులేసు పిల్లలను చదివిస్తా..**

మండలంలోని అక్కులాయపల్లె గ్రామానికి చెందిన గుర్రం ఓబులేసు పిల్లలను చదివిస్తానని టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఓబులేస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులను గురువారం పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబులేసు పిల్లలను ఎన్‌టిఆర్ స్కూల్‌లో చదివించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనపాల రవి, దాసరి బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కడప డిఎంహెచ్ఒ అడిషనల్ ఆఫీసర్ ఖాదర్‌వలి పేర్కొన్నారు. మండలంలోని నలుపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టిబి, లెప్రసీ, గర్భిణుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించారు. చికిత్స సరిగా అందిస్తున్నారా లేదా అని పలువురు రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిపిఎంఒలు, ఎంపిహెచ్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఖాదర్‌వలి

## 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**ప్రజాశక్తి - వేంపల్లె**

మండలంలోని బక్కన్నగారిపల్లె గ్రామ సమీపంలో నాటుసారా తయారీకి సంబంధించిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు చెప్పారు. బక్కన్నగారిపల్లె గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో గురువారం సిఐ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో తోటల్లో నాటుసారా తయారీకి సిద్ధం చేసి ఉంచిన బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేశారు. 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని జయప్ప నాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. దాడుల్లో ఎస్ఐ తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లం ఊటను పరిశీలిస్తున్న సిఐ వెంకటేశ్వర్లు

# బిల్లుల కోసం ఎదురుచూపులు

**ప్రజాశక్తి - వేంపల్లె**

రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను తాత్కాలికంగా నిల్వ ఉంచుకొని, శుభ్ర పరచుకోవడానికి, గ్రేడింగ్ చేసి విక్రయాలు చేసుకునేందుకు పొలాల్లో రైతులు ప్యాక్ హౌస్ నిర్మించుకున్నారు. నిర్మించుకున్న ప్యాక్ హౌస్‌కు బిల్లులు మంజూరు కాలేదు. దీంతో రైతులు బిల్లులు కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి 14 ప్యాక్ హౌస్‌లను మంజూరు చేసింది. ఒక్కో పిహెచ్ఎం ప్యాక్ హౌస్‌కు రూ.4 లక్షలు మంజూరు కాగా.. రైతు వాటా కింద రూ.2లక్షలు, ప్రభుత్వ వాటా కింద రూ.2 లక్షలతో మంజూరైన ప్యాక్ హౌస్‌లను రైతులు నిర్మించుకున్నారు. అయితే రైతులు డబ్బులు ఖర్చు చేసుకొని పండ్ల తోటల్లో ప్యాక్ హౌస్‌లు నిర్మించుకొని 6 నెలలు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు కాలేదు. రైతులు అప్పు చేసి నిర్మించుకున్నారు. ప్యాక్ హౌస్ పనులు పూర్తయినా ఇంత వరకు అధికారులు వాటిని తనిఖీలు చేసి బిల్లులు మంజూరు చేయలేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చే వాటా కంటే అధికంగా ప్యాక్ హౌస్‌లకు డబ్బులు ఖర్చు చేసినట్లు రైతులు వాపోతున్నారు. వేంపల్లె క్లస్టర్‌లో 12 ప్యాక్ హౌస్‌లు పూర్తయ్యాయి. అధికారులు చెప్పినట్లు తూకం వేసే యంత్రం, నీరు పోయే సదుపాయంతో కూడిన గ్రేడింగ్ టేబుల్, ప్లాస్టిక్ టబ్‌లు, 2,000 లీటర్ల సామర్థ్యం కలిగిన సింథటిక్ వాటర్ ట్యాంక్‌తో పాటు ప్యాక్ హౌస్‌లో బ్యాటరీ వంటి పరికరాలు కూడా సిద్ధం చేశామని రైతులు పేర్కొంటున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిధులు మంజూరులో మాత్రం ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంవల్లే నిధులు మంజూరు కాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. పనులు పూర్తయినా ప్రభుత్వం వాటా కింద వచ్చే బిల్లులు చెల్లించక పోవడం విడ్డూరంగా ఉందని రైతులు అంటున్నారు. ఇకనైనా ప్యాక్ హౌస్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

వేంపల్లెలో నిర్మాణం పూర్తయిన ప్యాక్‌హౌస్

## ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత లేదు : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

**ప్రజాశక్తి - మైదుకూరు**

ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత లేదని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని శివపురం సచివాలయ పరిధిలో గురువారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందించారు. అనంతరం ఆయన శివపురం సచివాలయములో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రజల్లో సంతోషం ఉందన్నారు. ఒకరికో ఇద్దరికో సాంకేతిక కారణాలతో అందకపోయి ఉండవచ్చన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టక ముందు పింఛన్, ఇల్లు, రేషన్ కావాలంటే మైదుకూరు పట్టణానికి వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు ఆ అవసరంలేదన్నారు. సచివాలయ పరిధిలో సుమారు 80 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, ఇప్పటికి 30ఇళ్లకు స్లాబులు కూడా పూర్తయ్యాయని తెలిపారు. గహ ప్రవేశానికల్లా రోడ్లు, కరెంటు, డ్రెయినేజి పూర్తిచేసి ఒక ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో శివపురం సర్పంచు కొండ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, మండల వైస్ ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి, ఎంపిపి థామస్, మూలే సుధాకర్‌రెడ్డి, జడ్పిటిసి ఎవి సుబ్బారెడ్డి, అన్నలూరు సర్పంచు మాచిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డయాంఖాన్‌పల్లి సర్పంచు మల్లేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఒ కుళాయమ్మ, నాయకులు పాల్గొన్నారు.

### అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

**ప్రజాశక్తి - మైలవరం**

అన్ని వర్గాల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దొమ్మర నంద్యాల గ్రామంలో గురువారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికెళ్లారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసు కున్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకుంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమస్యలు ఏవైనా ఉంటే వాటిని అధికారులతో మాట్లాడుతూ పరిష్కరించారు. సచివాలయ, వాలంటీర్ల పనితీరును ఆరా తీశారు. కార్యక్రమంలో చరిత బిల్డర్స్ అధినేత చెన్నకేశవరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో మాట్లాడుతున్న మహిళ

## ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఓఎస్‌డి

మాట్లాడుతున్న పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

**ప్రజాశక్తి - వేంపల్లె**

జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు వేగవంతం చేసేందుకు గ్రామ సచివాలయాల అధికారులు కృషి చేయాలని పులివెందుల పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం జగనన్న కాలనీ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఆ కాలనీలో ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేసేలా అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణాల్లో అలసత్వం లేకుండా లబ్ధిదారులు పనులు చేపట్టాలన్నారు. ఇంటి నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న పనులపై సిఎం ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టకపోతే ఇంటి స్థలాలు రద్దు చేస్తారని తెలిపారు. సమావేశంలో పులివెందుల ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మల్లికార్జునరెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయం కార్యదర్శులు, వెలుగు అధికారులు పాల్గొన్నారు.

**చక్రాయపేట :** జగనన్న కాలనీలో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని ఓఎస్‌డి అనిల్‌కుమార్ రెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న లేఅవుట్‌పై గురువారం ఆయన సమీక్షించారు. పనులను త్వరగా పూర్తి చేసేందుకు లబ్ధిదారులతో చర్చించాలన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టలేని వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవీబాలకృష్ణ, జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆంక్షలతో అడ్డుకోవడం అసాధ్యం : టిడిపి

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

ఆంక్షలతో ప్రజలను అడ్డుకోవడం అసాధ్యమని, ఇది రాజాజ్యాంగ విరుద్ధ చర్య అని టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జిఒ వన్‌తో ప్రశ్నించే గొంతును జగన్‌రెడ్డి అణచివేస్తున్నారని విమర్శించారు. స్థానిక పాత బస్టాండ్ ఎదుట అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిఒ ప్రతులను కాల్చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ హిట్లర్, తుగ్లక్, గోబెల్స్‌కు ప్రతిరూపం జగన్‌రెడ్డి అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆర్టికల్ 19ని అడ్డుకొనే చట్టమే లేదన్నారు. రాష్ట్రపతి అనుమతి లేకుండా ఇష్టానుసారంగా చట్టాలను మారుస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి ముక్తియార్, టిడిపి నాయకులు కుతుబుద్దీన్, తాటి శ్రీనివాస యాదవ్, నాగమునిరెడ్డి, బొర్రా రామాంజనేయులు, సానా విజయభాస్కర్‌రెడ్డి, దనిరెడ్డి విశ్వనాథరెడ్డి, జి.వెంకటేశ్వర్లు, సుంకర వేణుగోపాల్, బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

**జమ్మలమడుగు రూరల్ :** కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్య అని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చిందన్నారు. జిఒ వన్ తీసుకరావడం దురదృష్టకరమన్నారు. కళ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని టిడిపి పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా నిర్వహించారు. జిఒ వన్ కాపీలను కాల్చేశారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అన్నెబోయిన కొండయ్య, దేవగుడి యూత్ నాగేశ్వరరెడ్డి, కిరణ్ రాయల్, పొన్నతోట బ్రదర్స్, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

**వేంపల్లె :** రహదారిపై ర్యాలీలు, సభలను పెట్టేందుకు వీల్లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ వన్‌ను జారీ చేయడం అప్రజాస్వామికమని నాయీ బ్రహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గూడూరు రామచంద్ర పేర్కొన్నారు. స్థానికంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ జిఒ ప్రజాస్వామ్యం గొంతు నొక్కేలా ఉందన్నారు. ఈ చీకటి జిఒను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

**రాయచోటి టౌన్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఎవరైనా కోడిపందేలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా ఎస్‌పి వి.హర్షవర్ధన్ రాజు అన్నారు. గురువారం ఆయన ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. ఆ ప్రదేశాలలో పోలీస్ నిఘా ఉంటుం దన్నారు. జిల్లాలో గతంలో కోడి పందేలలో పాల్గొన్న వారిని గుర్తించి మళ్లీ ఆడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలి పారు. క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, పేకాట, కోడి పందేలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొంటే వారిని ఉపేక్షించేది లేదని అన్నారు .బైండోవర్ చేసిన వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరంగా శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్న వ్యక్తుల ఆర్థికంగా నష్టపోతారని, తద్వారా కుటుంబ కలహాలు వస్తుంటాయని చెప్పారు.

## భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ప్రజాశక్తి- రాయచోటి**

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ రహదారుల పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఎపి రవాణా రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్న పి.ఎస్. కలెక్టర్లు, జెసిలను ఆదేశించారు. గురువారం అన్ని జిల్లాల్లో జరుగుతున్న జాతీయ రహదారులు పనులకు సంబంధించిన భూ సేకరణపై కలెక్టర్‌లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో మినీ విసి హాల్ నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, ఇతర అధికారులు హాజరయ్యారు.

**IN THE COURT OF THE HON'BLE M.A.C.T-CUM-PRINCIPAL DISTRICT JUDGE:: KADAPA**
**I.A.NO. /2022**
**IN**
**M.V.O.P. NO. 109/2022**
Gadikota Naga Raju.
**...Petitioner/Claimant**
**Vs**
P. Suryudu and 2 others.
**...Respondents**
**NOTICE TO RESPONDENT NO.1**
P. suryudu, S/o. P. Narayana, aged about 50 years, Hindu, Driver of School Bus bearing No.KA-51-AG-1371, resident of D.No.21/61-B, Nagalakatta street,Jammalamadugu (town & Mandalam), YSR- Kadapa (District).
ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై నెంబర్ లోని పిటిషనర్ క్లయిమ్ పిటిషన్ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. మీరు ఏమైనా ఆక్షేపణలు వున్నయెడల 27.01.2023 తేదీన ఉదయం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీరు చెప్పుకోవలసినది వున్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.
**//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//**
**B.VIJAYAKUMAR, B.A.,B.L.**
**Advocate & Notary,**
**Kadapa. Cell: 8639056975.**

**IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE, KADAPA.**
**I.P. No. 60/2022.**
Syed Khadirun, W/o.S. MastanValli, aged 46years, Muslim, Saree Business, residing at Door No. 30/347-810-25, Y.S.R. Colony, Chinna chowk, Kadapa City, Y.S.R.District..
**...PETITIONER/DEBTOR**
**Vs**
1. Shabana W/o. Mahaboob Peer, aged about 35 years, D.No. 12/220, M.R. Street, Kadapa City.
2. Mahaboob Chan W/o. Mastan, aged about 40 years, D.No. 7/585, Chilakalabavi Street, Kadapa City.
3. Naseem W/o. Basha, aged about 50 years D.No. 41/745, Ghouse Nagar, Kadapa City.
4. Mohammad Rafi S/o. S. Sabjan, aged about 48 years, D.No. 57/350-5, Sastri Nagar, Kadapa.
5. Asiya W/o. Saleem, aged about 33 years, resident of Sankarapuram, KadapaCity.
6. Hayatunnissa W/o. Karimulla, aged about 45 years, D.No. N-29-717, Y.S.R.Nagar, Kadapa.
7. Ameena W/o. Khader, aged about 42 years, residing at D.No. W-06-009, Upstairs, beside life Care Medical Store, Ravindra Nagar, Kadapa.
8. Aejaz S/o. Akbar Basha, aged about 30 years, D.No.16/399-8,1st. Floor, GhouseNagar, Kadapa.
9. Shakira W/o. Kamal Basha, aged about 40 years, D.No. 15/243-00-1, Habeebulla Street, Kadapa City.
10. Ali Sher S/o. Abdul Jabbar, aged about 32 years, C/o. S.M.S. Medical Store,House Nagar, D.C. Road, Kadapa.
**...RESPONDENTS/CREDITORS**
**ప్రకటన**
పై నెంబరు ఐ.పి.లోని పిటిషనర్ పిటిషన్ షెడ్యూలు దాఖలా బాకీలు తీర్చుటకు వీలు లేనందున తనను యిన్‌స్టాల్‌మెంట్‌గా తీర్మానించమని కోరి ఐ.పి. దాఖలు చేసి 23.02.2023వ తేదీకి వాయిదా వుంది. ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు నందు పగలు గం॥.10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెయునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
**//By Order Of Court//**
**P.IMRAN KHAN**
**Advocate, Kadapa.**

## తేక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో వెండి పతకం

**ప్రజాశక్తి - చాపాడు**

బెంగళూరులోని రేయాన్ ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో నిర్వహించిన 3వ ఓపెన్ ఇంటర్నేషనల్ తేక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక సిబిఐటి కళాశాల విద్యార్థి ఎంపి శైలజ (ఫైనల్ ఇయర్ ఇసిఇ) ద్వితీయ స్థానంతో వెండి పతకాన్ని సాధించింది. ఈ పోటీల్లో 7 దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఎపి తరపున ఎంపి శైలజ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి

## పనులను నాణ్యతతో చేపట్టాలి

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మన్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో జగనన్న హౌసింగ్ కాలనీలో జరుగుతున్న ఇంటి నిర్మాణ పనులను గురువారం వారు పరిశీలించారు. అనంతరం పాత మార్కెట్‌లో జరుగుతున్న మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న వరప్రసాద్, వైఎస్ మనోహర్‌రెడ్డి

## కులమతాలకతీతంగా పింఛన్లు

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

నగర పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో కొత్తగా మంజూరైన 116 పింఛన్లను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక రాణి వనంలోని ఎండిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మానవతా దృక్పథంతో లబ్ధిదారులకు గౌరవం కల్పిస్తూ, అర్హత ఉన్న వారందరికీ ఇంటివద్దకే పథకాలు అందిస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా 16 రకాల పింఛన్లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్కరికీ పింఛను తొలగించలేదన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పగడాల జగన్నాథ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాలకు కొత్తగా మంజూరైన 135 పింఛన్లను గురువారం ఎంబిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ కొత్తగా వచ్చిన 135 పింఛన్లు కలిపి మొత్తం 4,190 పింఛన్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాలయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దముడియం :** మండలానికి కొత్తగా మంజూరైన 134 పింఛనుదారులకు నగదు, పుస్తకం గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఎంపిపి కె.సుధ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ చైర్మన్ పోచిరెడ్డి రమణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ రమణయ్య, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, వైసిపి కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛను పుస్తకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఖాజీపేట :** వైసిపి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేయడంతోపాటు, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్ పేర్కొన్నారు. మండలంలోని రహమత్‌ఖాన్‌పల్లెలోని గ్రామ సచివాలయంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్వర్ హుస్సేన్ మాట్లాడుతూ.. అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ప్రతిపక్షాలు పింఛన్లను రద్దు చేశారంటూ విష ప్రచారం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్లు ముజీబ్, లక్ష్మిరెడ్డి, చంద్ర, సర్పంచు యేసురత్నం, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ పూల హఫీజుల్లా, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, ఎంపిటిసి సభ్యులు, వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్ల పాల్గొన్నారు.

**ముద్దనూరు :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో గురువారం మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్ఆర్ పింఛన్ పెంపు కార్యక్రమంలో ఫించన్లు పంపిణీ చేశారు. నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, ఎంపిపి-1 వీర రేణుక, ఉప మండలాధ్యక్షులు పుష్పలత లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఎంపిడిఒ రమణారెడ్డి మాట్లాడుతూ అర్హులైన 200 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు అరుణమ్మ, ప్రసన్న లక్ష్మి, ఉప సర్పంచు వీరాంజనేయరెడ్డి, వైసిపి నాయకులు శంకరరెడ్డి, శివశంకరరెడ్డి, మధుసూదనరెడ్డి, శ్రీనివాసులు, వీర ప్రతాప్ పాల్గొన్నారు.

**IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE COURT, KADAPA.**
**I.P.No. /2022.**
Kunchepu Venkata Naga Mohan S/o K.Subbarayudu, aged 34 years, Hindu, Occ. Travel business, Resident of D.No.36-3674, Ashok Nagar, ChinnaChowk, Kadapa City, YSR Kadapa district. **...Petitioner**
**Vs**
1. Bathala Kartheek S/o Bathala Kumar, aged-about 25 years, MukundaAshramam, Madhavaram-2, Ontimitta Mandal, YSR District. PIN: 516213, Cell: 9618088424.
2. Pattem Shiva S/o Pattem Narayana, aged about 30 Years, Chenchugari Palli Village Ontimitta Mandal, YSR District. Cell: 9642141772.
3. N.Naresh S/o N.ramaiah, aged about 38years, Madhavaram-1, Ontimitta Mandal, YSR District. Cell: 8688008188.
4. G.Venkata Prasad Reddy S/o G.Sahadeva Reddy, aged about 30 years, Nekanapuram Village, Sidhout Mandal, YSR District. Cell: 7981953222.
5. N.Veeranjaneyulu S/o N.Ramaiah, aged about 31 years, D.No.1/93, Parvathipuram, Madhavaram-1, Ontimitta Mandal, YSR District. Cell: 9347303702.
6. K.Prasad Reddy S/o Sreenivasula Reddy, aged about 48 years, D.No.4/326, AlavalapaduVillage, Vempalli Mandal, YSR District. Cell: 7702394399.
7. G.Chiranjeevi S/o G.Palakondaiah, aged about 39 years, D.No.2/142, Chemmumiapet,Kadapa City, YSR District. Cell: 8897959304.
8. S.Malla Reddy S/o S.Sanjeeva Reddy, aged about 38 years, Chenchugari Palli Village Ontimitta Mandal, YSR District. Cell: 8328342061.
9. D.Mahaboob Basha S/o Nadipi Dastagiri, aged about 38 years, D.No.2-6K7,Chagalamarri Town & Mandal, Kurnool District. PIN : 518553, Cell: 9866621055.
10.K.Gangaiah S/o K.Chinna Gangaiah, aged about 45 years, D.No.14/131, Kapu Veedhi, Porumamilla Town & Mandal, YSR District. PIN: 516193, Cell: 9440914303.
**...RESPONDENTS**
**Notice**
Whereas the petitioner filed the insolvency petition before the Hon'ble principal senior civil Judge, Kadapa Vide I.P.NO. 59 of 2022 and the same is posted for the your appearance on20-01-2023, all of you hereby directed to appear before the Hon'ble court at 10:30 A.M inperson or through your counsel or advocate, otherwise the petition may be decided in your absence.
**//By Order Of The Court//**
**R.CHANDRA OBULA REDDY**
**Advocate for the petitioner**